

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

సోమవారం 11 ఆగష్టు 2025 పేజీలు 8


# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం తిరుమల గిరిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.మధ్యాహ్నం విద్యార్థినిల కోసం వండిన ఆహారంను పరిశీలించారు.మెనూ గురించి వాకబు చేశారు.ఆదివారం బగారా రైస్, చికెన్ పెడుతున్నట్లు తెలిపారు. వంట గదిని పరిశీలించారు.వంట గది పరిశుభ్రంగా లేకపోవడం గమనించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. భోజనం చేయడానికి వచ్చిన విద్యార్థినులతో మాట్లాడారు."మౌలిక వసతులు, ఆహారం ఎలా ఉంది? రుచికరంగానే ఉందా? రోజు మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా? ఎలా చదువుతున్నారు? డిగ్రీ తర్వాత ఏం చేద్దామని అనుకుంటున్నారు విద్యార్థినులను అడిగి వారి ఆలోచనలు తెలుసుకున్నారు.18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు.

## వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 9154283913 లకు అత్యవసర సమయంలో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## బీజేపీ కనుసన్నల్లోనే స్వతంత్ర వ్యవస్థలు

### - డిజిటల్ ఓటర్ లిస్టు ఎందుకు ఇవ్వడం లేదు
### - డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** బీజేపీ కనుసన్నల్లోనే దేశంలోని స్వతంత్ర వ్యవస్థలు నడుస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెంగుళూర్ సెంట్రల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయని తెలిపారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఒక మహాదేవ్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ బయటపెట్టినట్లు తెలిపారు. ఈ నియోజకవర్గంలో 100250 ఓట్లను చోరీ చేయడం జరిగించని, డుప్లికేట్ ఓటర్లు, ఫేక్ అడ్రస్ తోపాటు పెద్ద ఎత్తున పామ్-6ను దుర్వినియోగం జరిగిన విషయాన్ని రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ద్వారా మీడియా ముందు పెట్టారని, దీనిపై సమాధానం చెప్పాల్సిన ఎలక్షన్ కమిషన్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం సరికాదన్నారు. డిజిటల్ ఓటర్ లిస్టు, సీసీ పుటేజ్ లు ఇవ్వాలని రాహుల్ గాంధీ కోరుతున్నా ఎలక్షన్ కమిషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓట్ల దొంగతనం, ఫేక్ ఓట్ల ద్వారానే మూడోసారి బీజేపీ. అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి మెజార్టీ సీట్లు వచ్చాయని, కాని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ పార్టీ ఐదు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లను చేర్పించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. జనాభా కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దొంగతనానికి పాల్పడం దుర్మార్గమని అన్నారు. అంతకుముందు ప్రాజెక్టర్ ద్వారా రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ను ఎమ్మెల్యే, ఇతర నాయకులు తిలకించారు. సమావేశంలో టీజీఎంఎఫ్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య పల్లి రంగనాయక స్వామి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మూలమలుపు దగ్గర శ్రీ రంగనాయక స్వామి ముఖ ద్వారంను వెంకటాయపల్లి పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కందురి వెంకటయ్య,కిష్టమ్మల గారి ద్వితీయ పుత్రుడు కందూరు రఘుపతి సాగర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీ రంగనాయక స్వామి ముఖద్వారం నిర్మించడం జరిగింది.ఆదివారం రోజు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ముఖద్వారాన్ని ప్రారంభించారు.అనంతరం వెంకటాయపల్లిలోని ఊరగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.24 లక్షల రూపాయలతో ముఖద్వారం నిర్మించిన రోజా రఘుపతి సాగర్ కుటుంబ సభ్యులను ఎంపీ డీకే అరుణ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల గురించి గ్రామస్తులు ఎంపీకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి,కొండ ప్రశాంత్ రెడ్డి, ఆలయ చైర్మన్ బంగారి నరసింహ సాగర్, నమ్మిగారి బాలరాజ్, కందూరి అశోక్, కుమ్మరి కృష్ణయ్య, నమ్మిగారి నర్సింహా, యాదగిరి, ప్రభాకర్, రామాంజనేయులు, నక్క రఘు మరియు ఆలయం అర్చకులు పరమేష్ స్వామి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి గువ్వల బాలరాజు స్వాగతించిన పెద్దకొత్తపల్లి మండల బిజెపి.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితిని వీడి భారతీయ జనతా పార్టీలో చేరడాన్ని పెద్దకొత్తపల్లి మండల బీజేపీ స్వాగతిస్తుందని. మండల బీజేపీ అధ్యక్షుడు దేశమోని పరుశరాముడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేద వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి అని తెలిపారు. గువ్వల బాలరాజు చేరిక బీజేపీ బలోపేతానికి తోడ్పడే శుభ పరిణామమని పేర్కొన్నారు. ఆయన అనుభవం, నాయకత్వం పార్టీకి, ప్రజలకు మరింత మేలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## వర్షంలో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు.

**- దేశయపల్లి ఆర్టీసీ బస్టాండ్ లోపలికి పోనీ బస్సులు**

**- నడిరోడ్డుపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్న ఆర్టిసి బస్సులు**



**మహ్మదాబాద్ :మేజర్ న్యూస్ :** దేశయపల్లి గేటు ఆర్టీసీ బస్టాండు లోపలికి రాణి ఆర్టీసీ బస్సులు ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. తాండూర్, పరిగి, మహబూబ్ నగర్, వెళ్లేదారి నిత్యం ప్రయాణికులు బస్సులలో ప్రయాణిస్తా ఉంటారు. బస్సులు బస్టాండ్ లోపలికి రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిగ మారింది.దేశయపల్లి ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ ఎంత చెప్పినా వినిపించుకొని ఆర్టీసీ బస్సు డ్రైవర్ లు బస్సులు బస్టాండ్లో నిలపకుండా నడి రోడ్డుపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు.బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులు పరుగులు తీసి బస్సు ఎక్కవలసి వస్తుంది రాఖీ పండుగ వేడుకల సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రయాణికులు తమ సొంత గూటికి చేరుకోవాల్సిన అవసరం ఉంది.బస్సులు సమయం పాలన పాటించకపోవడంతో ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే విధంగా పరిగి,తాండూర్,మహబూబ్ నగర్,ఆర్టీసీ డిపో మేనేజర్ బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్ళని వారిపై బస్సులు ఆపని డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

### పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని యువకుడు సైకిల్ యాత్ర




**చారకొండ: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని కడప జిల్లా మైదుకూరు మండలం బస్వాపురం గ్రామానికి చెందిన యువకుడు కార్తీక్ రెడ్డి ఫిబ్రవరి 6 - 2025 న తన ఇంటి నుంచి సేవ్ ట్రీ సేవ్ ఎర్త్ అనే నినాదంతో సైకిల్ యాత్ర చేపట్టాడు. సైకిల్ యాత్ర చేపట్టిన కార్తీక్ రెడ్డి చారకొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం తన సైకిల్ యాత్ర కొనసాగుతుందని అన్నారు. మొక్కలు కాలుష్య నివారణకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అన్నారు. మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరమని అన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, గోవా, ఒడిశా రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర కొనసాగించి 4,200 కిలోమీటర్లు పూర్తి చేశానని ఇంకా ఇండియాలోని మిగతా రాష్ట్రాల్లో తిరిగి పర్యావరణ పై ప్రజల్లో చైతన్యం పరిచి తన సైకిల్ యాత్రను ముగిస్తానని తెలిపారు. అనంతరం చారకొండ నుంచి నల్గొండ జిల్లా దేవరకొండ వైపు తన సైకిల్ యాత్ర కొనసాగించారు.

### ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించాలి-విహెచ్ పి

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ సందర్భంగా కృష్ణాష్టమి ఉత్సవాలు ఆదివారం నుండి ఈనెల 20వ తేదీ వరకు ప్రతి బస్తీలో, గ్రామంలో, నగరంలో, నిర్వహించాలని విశ్వ హిందూ పరిషత్ తెలిపింది అందులో భాగంగా ఆదివారం మొదటి స్థాపన దివస్ కార్యక్రమము సాయంత్రం 6 గంటలకు సురేఖ రాంబాబు స్వగృహమున నిర్వహించడం జరుగుతుందన్నారు కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు, మాతృ శక్తి, దుర్గా వాహిని ,కార్యకర్తలు అందరూ పాల్గొన్నాలని విహెచ్ పి సభ్యులు తెలిపారు.

## హర్ష చికెన్ సెంటర్ ప్రారంభించిన మాజీ మంత్రి: సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారంరోజు పానగల్ రోడ్డు నందు పెద్దముక్కుల.మహేష్ నూతన హర్ష చికెన్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందిస్తూ నాణ్యవంతమైన,ఆరోగ్యమైన ఆహారం అందిస్తే ప్రజలు మన్నిస్తారని అంతేకాకుండా యువత ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి,భవిష్యత్తు జీవనోపాధి కల్పించి ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆకాంక్షించారు. పెద్దముక్కుల. మహేష్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి వెంటనందిమల్ల. అశోక్, విజయ్ కుమార్, ధర్మా నాయక్, కంచె.రవి, సదుర్ల.రమేష్, పెద్దముక్కల.రవికుమార్, చిట్యాల.రాము, కొమ్ము.శ్రీనివాస్, ఎంట్ల.శ్రీను, నాగవరం యువత ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీసు కానిస్టేబుల్స్...

**శివకుమార్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు 2009 బ్యాచ్. తోటి పోలీసులు చేయూత... శివకుమార్ కుటుంబ సభ్యులకు 3 లక్షల 26 వేల రూపాయలు అందచేత**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవల బ్రెన్ స్ట్రోక్ తో మరణించిన శివకుమార్-కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు 2009 బ్యాచ్ పోలీసులు మరియు తోటి సిబ్బంది అండగా నిలిచారు. శివ కుమార్-కానిస్టేబుల్ పీ సి నెంబర్ 2203 వనపర్తి జిల్లా లోని రెవల్లి %ూా% లో డ్యూటీ చేస్తుండ గా శివ జూలై 24 న బ్రెన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. ఆయన స్వగ్రామం రేమద్దుల, పాన్ గల్ మండలం. వారికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నాడు 2009 బ్యాచ్ స్నేహితులు %డ% సహచర మిత్రులు కలసి సుమారుగా రూ : 3,26,300 రూపాయలు విరాళాలు సేకరించారు. ఆదివారం వారీ స్వగ్రామం లో అతని స్నేహితులు కలసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అట్టి డబ్బులను భార్య పిల్లలకు అప్పగించారు. కష్టకాలంలో చేయూత ఇచ్చి అండగా నిలిచిన భర్త శివకుమార్ మిత్రుల కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన బుద్ధల నాగశేషి (32) మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గొల్ల నాగశేషి తాగుడుకు బానిసై గత నెల 30 వ తేదీ రోజు భార్య భాగ్యలక్ష్మిని డబ్బులు అడగ ఇవ్వలేదు దీంతో తల్లి బొద్దుల సాయమ్మను అడిగాడు కానీ డబ్బులు ఇవ్వకపోవడంతో క్షణికావేశంతో ఇంట్లో ఉన్న పురుగుల మందును తీసుకొని ఇంటి వెనకాల ఉన్న వ్యవసాయ పొలంలో పురుల మందు తాగి వచ్చి ఇంటి ముందు వాంతులు చేసుకుంటుండగా భార్య ఏమైందని అడగక పురుగుల మందు తాగని చెప్పడంతో అతనిని వెంటనే వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అతనిని మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు పొందుతూ 9వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు మృతి చెందాడని భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు మృతుడికి ఒక కూతురు కుమారుడు ఉన్నారని తెలిపారు.

### ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుక



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూ రెడ్డి సురేందర్ రెడ్డి, పోడేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు జగన్మోహన్ యాదవ్, వెంకటయ్య, రామాచారి, మహిపాల్ రెడ్డి, కొమ్మ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

### పర స్త్రీని తల్లి, సోదరిగా భావించాలి: ఎన్ఎఫ్ఐ డబ్ల్యు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పర స్త్రీని తల్లి, సోదరిగా భావించాలని, అప్పుడే మహిళా నేరాలు తగ్గుతాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి అన్నారు. ఆదివారం వనపర్తి ఆఫీస్ లో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో రాఖీ పండుగను జరుపుకున్నారు. మహిళా నేతలు సిపిఐ నేతలు కార్యకర్తలకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం జరిగింది. మాట్లాడుతూ.. స్త్రీని ఆట, విలాస వస్తువుగా చూసే దుస్థితి సమాజంలో నెలకొందని ఈ పోకడ మారాలన్నారు. స్త్రీని మాతృమూర్తిగా సోదరిగా చూసే సంస్కారం మగ పిల్లలకు రావాలన్నారు. అది కుటుంబం నుంచే తల్లిదండ్రులు పిల్లలకు నేర్పాలన్నారు. అశ్లీల చిత్రాలను, పోస్టర్లను ప్రభుత్వం నిషేధించాలన్నారు. యువత మత్తులో అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాల్ అన్నారు. తల్లిదండ్రులు మగ పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా నేరాలు తగ్గాలంటే శిక్షలు వేయటం ఒక్కటే సరిపోవటంలేదని, సమాజంలో నైతిక విలువలు పెంచాలన్నారు. ధర్మస్థలి పుణ్యక్షేత్రం దారుణాల బాధ్యులను కఠినంగా శిక్షించాలి. కర్ణాటక రాష్ట్రం ధర్మస్థలి పుణ్యక్షేత్రం కు వెళ్లిన మహిళలు బాలికలను అపహరించి అత్యాచారం చేసి హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. 1995 నుంచి 2014 వరకు సుమారు 500 మందిని చంపి ఉంటారనే ప్రచారం జరుగుతోందన్నారు. ఒక కార్మికుడి ఫిర్యాదుతో ఈ ఘటన వెలుగులోకి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం విచారణ సాగిస్తోందన్నారు. ఈ దారుణాలను ఎన్ఎఫ్ఐ డబ్ల్యు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ దారుణాలకు బాధ్యులు ఎంతటి వారైనా పేక్షించవద్దని పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పుణ్యక్షేత్రాలు వద్ద పక్కద్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మహిళా నేతలు వెంకటమ్మ జ్యోతి విద్యార్థి స్పందన, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సీనియర్ నేత కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సిపిఐ వనపర్తిపట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాయపురం గౌళ్ళ వీరేష్ నాయుడు జన్మదిన వేడుకలు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వీరేశ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి, జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు, ఎస్.రాము నాయుడు, కిష్టప్ప, మద్దిలేటి, రాజు నాయుడు, భీమయ్య, బొజ్జయ్య, దేవన్న, మల్లి తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని పళ్ళ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం 354 వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి సుప్రభాతం నిర్మాణం పంచామృతాభిషేకం భజన పల్లకి సేవ సర్వసేవ అలంకార పంక్తి మహా నైవేద్యం తదితర ప్రత్యేక పూజలు జరిగాయి ఉత్సవాల్లో భాగంగా జోషి రఘుప్రేమాచారి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు రాఘవేంద్ర స్వామిని కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నారన్నారు స్వామివారి సేవలో ప్రతి ఒక్కరు ధన్యులు కావాలన్నారు కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ చారి అనిల్ దేశాయి శ్రీ రాఘవేంద్ర స్వామి సేవా సమితి సభ్యులు శ్రీపాద,విజి కులకర్ణి నరసింహ,శేషు, భీమ్సేనరావు, అనిరుద్ధ, ధరణిధర్, గురురాజ్ రాఘవేంద్ర, శ్రీహరి, ప్రహల్లాద, మంజునాథ్ జోషి మూర్తి, నారాయణరావు పాల్గొన్నారు

### పత్రికా విలేకర్ అన్నలకు రాఖీ కట్టి స్వీట్ తినిపించిన
### - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్షబంధన్ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ముకుందరావు, సూర్య దినపత్రిక ప్రతినిధి జి వెంకటేష్, జర్నలిస్టు కృష్ణ, కు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ళ బంధానికి ప్రతీక అని విలేఖరి అంటే అన్నలు అని అందుకే విలేకరున్నలు అన్నారు.

### ఆగస్టు 11న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 11న మండలంలోని పిల్లలకు డీ%-%వార్మింగ్ మాత్రలు పంపిణీ చేయనున్నట్టు ఊట్కూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమావత్ సంతోషి తెలిపారు.ఆమె మాట్లాడుతూ, 1%-%19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా అందజేస్తామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఇవి ఇవ్వాలని సూచించారు. నులిపురుగులు రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గిపోవడం వంటి సమస్యలకు కారణమవుతాయని చెప్పారు. ప్రయోజనాలు (మాత్ర తీసుకుంటే) శరీరానికి పోషకాలు సమర్థంగా అందుతాయిచదువుపై దృష్టి పెరుగుతుందిశారీరక శక్తి, ఎదుగుదల మెరుగుపడుతుంది అనారోగ్యం తగ్గుతుంది. మాత్రలు ఆంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు పరిశుభ్రత పాటించడం, పిల్లలకు చేతులు కడుక్కోవడం, పాదరక్షలు ధరించడం అలవాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### నాయి బ్రాహ్మణులను అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు




**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట గళం అనే సోషల్ మీడియా గ్రూపులో నాయి బ్రాహ్మణులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కావాలి వెంకటేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఊట్కూర్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఫిర్యాదు చేసింది. సంఘం సభ్యుల ప్రకారం, ఆ వ్యక్తి ఒక సామెతను ఉపయోగించి తమ కులాన్ని కించపరిచారని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలు కుల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, సమాజంలో విభేదాలు రేకెత్తించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు తారకృష్ణ, ఊట్కూరు నగర కోశాధికారి రమేష్, సభ్యులు పవన్, హరీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రెజాంగ్ లా రజ్ కలశ యాత్ర ప్రారంభం

### - హాజరైన మండల అఖిల భారత యాదవ సంఘం నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ (యా రెజిమెంట్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్న రెజాంగ్ లా రాజ్ కలశ రథం తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించింది. ఈ యాత్ర భారత యాదవ జవాన్ల వీరత్వాన్ని, దేశభక్తిని, ఆహిర్ రెజిమెంట్ అవసరతను ప్రజల్లోకి తీసుకువెళ్లే మహోద్యమంగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని నారాయణపేట జిల్లా ఎక్లాస్ పూర్ గ్రామంలోని గీత భవన్ వద్ద కలశానికి పూజలు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రంలో యాదవుల ఐక్యతను, గౌరవాన్ని, దేశభక్తిని ప్రతిబింబించేలా నారాయణపేట? మహబూబ్ నగర్? కల్వకుర్తి ? దేవరకొండ ? నల్గొండ? ఖమ్మం? మహబూబాబాద్? వరంగల్? సిద్దిపేట? హైదరాబాద్? సిరిసిల్ల? కరీంనగర్? పెద్దపల్లి? మంచిర్యాల? సిర్పూర్ ఉమ్మడి జిల్లాల మీదుగా నవంబర్ 18 న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరుగబోయే బారీ బహిరంగ సభకు యాదవ సోదరులు ఇప్పటినుండే టికెట్స్ బుక్ చేసుకోవాలని రెజ్లాంగ్ రెజ్ కలశ యాత్ర అఖిల భారత యాదవ మహాసభ మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ డి వెంకటనరసయ్య యాదవ్,మాజీ సైనికుల విభాగం కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు పిడుగు శ్రీనివాస్ యాదవ్, గీతాంజలి వెంకటయ్య యాదవ్ ,లెక్చరర్ రాములు యాదవ్ విలేకరి వెంకటేష్ యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల యాదవ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైసమ్మ దేవస్థాన సమస్యలపై ఈఓ కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు.



- మహిళా భక్తులకు మరుగుదొడ్లు అందుబాటులో లేవు.
- టెండర్లలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించడం లేదు.
- జట్కా పద్ధతిని అమలు చేయాలి.

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని నాయినోని పల్లి మైసమ్మ దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలపై బీజేపీ అధ్యక్షుడు దేశమోని పరుశరాముడు ఆధ్వర్యంలో ఆదివారం మైసమ్మ ఈఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేవాలయ నిర్వహణలో పారదర్శకత, హిందూ ధర్మ పరిరక్షణ వంటి అనేక అంశాలపై సమస్యలను ప్రస్తావిస్తూ, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. దర్శన టికెట్ల పంపిణీలో అవినీతిని నిర్మూలించాలి.జట్కా పద్ధతిని అమలు చేయాలి మహిళా భక్తుల కోసం దేవాలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల సదుపాయాలు తగిన విధంగా లేవు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇచ్చిన టెండర్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించక, అధిక ధరలకు నాసిరకంపదార్థాలవిక్రయం విక్రయించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హుండీ లెక్కింపులో పారదర్శకత లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దర్శన టికెట్ల పంపిణీలో అవినీతిని నిర్మూలించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేవాలయ నిర్వహణలో హిందూ ధర్మ పరిరక్షణకు విరుద్ధంగా రాజకీయ ఒత్తిడులు, హైందవేతరుల పెత్తనం నశించాలన్నారు. హైందవ సాంప్రదాయమైన జట్కా పద్ధతిని అమలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ నేతలు %జూూ% గారికి ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, దేవాలయ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కారక్రమములో బీజేపీ మండల అధ్యక్షులు దేశమోనీ పరశురాముడు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేకల శివ, ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు, సాతానీ శ్రీను,గువ్వలి వెంకయ్య, పదిర భీమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండాల శివ, పూజారి చంద్రశేఖర్, బద్దుల ప్రవీణ్ యాదవ్, బీనమోని లింగస్వామి,కోట్ల సుధాకర్ రావు, శ్రీకాంత్,అమ్మపల్లి మల్లేష్ మద్దిలేటి, మేకల శివ సోషల్ మీడియా కన్వీనర్, కృష్ణారావు,సారాయి శేఖర్, విజయ్, కృపేందర్, రాజలు, మెరుగు రాజు, బంటుపల్లి శివ, గడ్డి కోపుల శివ, శంకర్, శ్రావణ్, మధు జోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ లో శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలు





**మద్దూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం రోజు శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను రాఖీ పౌర్ణమి రోజు జల్దీ కార్యక్రమం మరియు మరుసటి రోజు జ్యోతి ఉత్సవాలను, మండల కేంద్రంలో పురవీధుల గుండా ఊరేగిస్తూ, భక్తులు ఆట పాటలతో సందడి చేస్తూ, ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు చువ్వలతో గుచ్చుకోవడం, కట్టర్ షావా వంటి ఆచారాలను పాటిస్తూ, ఊరేగింపుగా భక్తులు ఆలయానికి చేరుకుంటారు. ఈ ఉత్సవాలలో చౌడేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కొంతం విటల్, పెద్దకోట్ల రతీష్, పెద్దకోట్ల కరెంటు బాలరాజు, పెద్ద కోట్ల బిచ్చన్న, పెద్దకోట్ల నరసింహులు,రుమాండ్ల మహాదేవ్, రుమాండ్ల నర్సింలు టైలర్, తొగుటవీర యువసేన శేఖర్, రమేష్, కృష్ణ, విజయ్ కుమార్, భరత్, సతీష్, ప్రవీణ్, మహిపాల్, నవీన్ కుమార్, బాలరాజ్, నరసింహులు, తదితర సభ్యులు, మరియు ఉమ్మడి జిల్లా తోట వీర క్షత్రియులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

### - ఇద్దరు పరిస్థితి విషమం, క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై ఆదివారము మూసాపేట హనుమాన్ జంక్షన్ వేముల స్టేజి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలకు గురి కాగా అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై వేణు తెలిపారు ఎస్సై కథనం ప్రకారం వేముల గ్రామానికి చెందిన కురువ యాదయ్య కు రాఖీలు కట్టేందుకు సోదరీమణులు అయినా నాగమణి ,యాదమ్మ లు శనివారం వేముల గ్రామానికి వచ్చి రాఖీలు కట్టారు .రాత్రికి ఇక్కడే ఉండి ఆనందంతో కుటుంబ సభ్యుల మధ్య గడిపారు.మరో తమ్ముడు కృష్ణయ్య హైదరాబాదులో ఉండటంతో రాఖీలు కట్టేందుకు యాదమ్మ, నాగమణి ,యాదయ్య కూతుళ్లు సరిత, సంధ్య లను వెంటబెట్టుకొని హైదరాబాద్ వెళ్లేందుకు ఆదివారం మూసాపేట హనుమాన్ చౌరస్తాలో బస్సు కోసం నిలబడి ఉన్నారు అదే సమయంలో ఓ కారు మూసాపేట నుండి వేముల రోడ్డుకు అధిక వేగంతో రోడ్డు క్రాస్ చేస్తూ కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళుతున్న కారును వేగంగా ఢీకొట్టడంతో ఆ కారు బస్ కోసం వేచి ఉన్న ప్రయాణికులపై దూసుకు వెళ్ళింది దీంతో యాదమ్మ నాగమణి చిన్నారులు సంధ్య, సరిత లతో పాటు వేముల గ్రామానికి చెందిన ఉన్ని శ్రీశైలంలకు తీవ్ర గాయాలకు గురయ్యారు వారిని వెంటనే అంబులెన్స్ ద్వారా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా నాగమణి, యాదమ్మ పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి వారిద్దరిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారని ఈమెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు గావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎమ్మెల్యే పరామర్శ...వేముల గ్రామానికి చెందిన ఐదుగురు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో ఈ విషయాన్ని మాజీ జెడ్పిటిసి సభ్యుడు బాల్ నరసింహులు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు .వారికి వైద్య సేవలు సకాలంలో అందించాలని డాక్టర్లకు సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారందరికీ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు

### బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేటమండల కేంద్రంలో వట్టిపల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో పుల్లా యాదవ్ రామకృష్ణ రాజు వెంకటేష్ కుర్మయ్య భాస్కర్ యాదయ్య ఓంకార్ ఎంగరి గల్ల కురుమయ్య ప్రసాద్ నల్లవోతు రాము తదితరులున్నారు.

### బంజారా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బంజారా సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చి ఆదుకోవాలని సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ కోరారు మండల పరిధిలోని బుద్ధారం పాటిగడ్డ తండాలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బంజారా సమాజానికి సరైన ప్రాతినిథ్యం కల్పించాలంటూ ఆయన తెలిపారు తెలంగాణలో లక్షల మంది బంజారా లు ఉన్న ఇప్పటివరకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాల పై చిన్న చూపు చూస్తుందని గుర్తు చేశారు రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచి ఎన్నికల్లో తమ సత్తా ఏంటో నిరూపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు రాజు నాయక్ రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

### ప్రజలను మోసం చేయడానికే జనహిత పాదయాత్ర

**బీసీ రిజర్వేషన్ లపై కాంగ్రెస్ వైఖరి తెలపాలి**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**



**ఐజ మేజర్ న్యూస్ :** ప్రజలను మభ్య పెట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వం జనహిత పాదయాత్రను చేపట్టిందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బిసిలకు 45 శాతం రిజర్వేషన్ లను తీసుకరాలేని వారు బీసీలను ముఖ్యమంత్రిని ఎలా చేస్తారాని అన్నారు. ఆదివారం అయిజ మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి శశి వర్మ తేజ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను సాధిస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరోసారి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించాడానికి జనహిత పేరుతో ప్రభుత్వం పాదయాత్రను చేపట్టిందన్నారు.స్థానిక ఎన్నికల్లో ఓట్లు రావని ముందస్తు ప్రణాళికతో పాదయాత్ర చేపట్టారని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశామని ప్రజలపై నమ్మకముంటే పాదయాత్ర చేయవల్సిన అవసరమేమని అన్నారు.విడుతల వారిగా యాత్రలు చేసి ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ లపై తమ వైఖరి తెలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్,కోశాధికారి సవారన్న, మరియు దాసు, శివన్న ఇతరులు పాల్గొన్నారు.

### మంత్రి జూపల్లి కృష్ణారావుకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పుట్టినరోజు శుభాకాంక్షలు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** 1955 ఆగస్టు 10న జన్మించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మంత్రి నివాసానికి వెళ్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న కృషి, అభివృద్ధి పట్ల అంకితభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ వెంబడి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, జూపల్లి అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఉప్పొంగుతున్న వాగులు... రాకపోకలకు అంతరాయం

**- ప్రతి వానకాలం ఇదే దుస్థితి అంటున్న ప్రయాణికులు**



**కోడేరు, మేజర్ న్యూస్ :** భారీగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని బావాయిపల్లి వాగు అదేవిధంగా కోడేరు నుంచి వెళ్లే పసుపుల, ఖానాపూర్ వాగులు ఉప్పొంగుతున్నాయి. దీంతో రైతులకు, ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. ప్రతి వానకాలం వర్షాలు వస్తే వాగులు ఉప్పొంగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతూ వున్నామని ప్రయాణికులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పొలాలకు వెళ్లాలంటే వాగుల అవతల ఉన్న పొలాలకు అత్యవసర పనుల మీద వెళ్లాలంటే కచ్చితంగా వాగులు దాటాల్సిందే. వాగులు ఉప్పొంగుతుండడంతో అత్యవసరం మీద పెద్దకొత్తపల్లి మీదుగా నాగర్ కర్నూల్ చేరుకోవాలంటే వాగులు ఉప్పొంగి అంతరాయం కలిగిస్తుండడంతో మండల కేంద్రానికి వచ్చే ఉద్యోగులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు. కోడేరు మండల కేంద్రానికి ఉద్యోగం పని నిమిత్తం రావాలంటే సమయానికి చేరుకోలేక, సమయానికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల కేంద్రంలోని ఆయా శాఖల ఉద్యోగులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. కోడేరు మండల కేంద్రానికి సరైన రాకపోకలు సాగించడానికి వాగులు అడ్డు తగలడంతో రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు కోడేరు గ్రామం చేరుకోలేక వెనక్కి వెళ్ళామని పలువురు మహిళలు రక్షాబంధన్ వేడుకలు జరుపుకోలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికి రైతుల, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు, రాజకీయ నాయకులు చొరవ తీసుకొని బావాయిపల్లి మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై మరియు కోడేరు నుంచి పసుపుల వెళ్లే ప్రధాన రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని అలాగే ఖానాపూర్ నుంచి వెళ్లే వాగుపై కూడా హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి రైతుల, ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు, మండల ప్రజలు కోరుతున్నారు.



**హై లెవెల్ బ్రిడ్జి లు ఏర్పాటు చేయాలి : ఎం శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడేరు.** బావాయిపల్లి, పసుపుల, ఖానాపూర్ వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి. ప్రతి వర్షాకాలం వాగులు ఉప్పొంగుతుండడంతో రైతులు, ప్రయాణికులు యిటు నుంచి అటు, అటు నుంచి ఇటు రాలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాగులు ఉప్పొంగడంతో గత లో వాగుల ఉధృతికి ట్రాక్టరు, మనుషులు కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి అధికారులు, రాజకీయ నాయకులు చొరవ తీసుకొని హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలి. గతంలో ఖానాపూర్ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాట్లు చేసినప్పటికీ పనులు ప్రారంభించలేదు. అట్టి నిర్మాణ పనులు ప్రారంభించాలి.



**ఎవరు పట్టించుకోవడం లేదు : వెంకటయ్య, ప్రయాణికుడు. :** బావాయ్ పల్లి నుంచి పెద్దకొత్తపల్లి చేరాలన్న అదేవిధంగా కోడేరు నుంచి పెద్దకొత్తపల్లి చేరాలన్న ప్రయాణికులకు ఇవే ప్రధాన రహదారులు కావడంతో బావాయిపల్లి వాగు, పసుపుల వాగులను దాటి వెళ్లాల్సిందే. ప్రతి సంవత్సరం వర్షాలకు వాగులు ఉప్పొంగుతుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారు తప్ప వాగులపై బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఇలా ఎవరూ పట్టించుకోకపోతే కోడేరు మండల రవాణా పరిస్థితి మరింత వెనక్కు దిగజారిపోతుంది. కాబట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్షబంధన్ వేడుకలు

**- రాఖీ కట్టి స్వీట్ తినిపించిన - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత**







గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్షబంధన్ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత రాఖీ కట్టి స్వీట్లు తినిపించి సంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ళ బంధానికి ప్రతీక మాత్రమే కాదు,సమాజంలో పరస్పర రక్షణ, ఐక్యత, నమ్మకం అనే విలువలకు బలమైన సందేశం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,జర్నలిస్టులు తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని నిరసన.

**- సిపిఎం పార్టీ డిమాండ్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపితో సానుకూలత వ్యక్తం చేసినప్పటికీ బిజెపి ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్డినెన్స్ గవర్నర్ కి పంపితే దాన్ని ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు, అదేవిధంగా బిజెపి నాయకులు బీసీ కులాల్లో కొంతమందిని తొలగించాలని అలాగైతే మేము మద్దతిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ బిజెపి ప్రభుత్వంతో గట్టిగా పోరాడాలని దానికోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై పోరాడితే బీసీ రిజర్వేషన్లు సాధించవచ్చని అన్నారు. 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయకపోవడం తో స్థానిక ఎన్నికలు ఆలస్య మయ్యే అవకాశం ఉందన్నారు, కేంద్రం నుంచి వచ్చే నిధులు రాకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని అన్నారు. సిపిఎం పార్టీ బీసీ రిజర్వేషన్లకు సానుకూలంగా ఉందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు సిపిఎం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, బి. ఆంజనేయులు సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ. మల్లయ్య, పి. పరశురాములు, రైతు సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, బాలోత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ టి. చెన్నయ్య, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు, సివిల్ సప్లై హామాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. బాలయ్య, పి ఎన్ఎం జిల్లా కన్వీనర్ బొల్లె జగన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, సిఐటియు నాయకులు రాజు, కృష్ణ, పర్వతాలు, వ్యెంకటేశ్వర్లు ఉన్నారు.

### ప్రమాదకరంగా ఉన్న రోడ్డు మలుపు - సూచిక బోర్డు ఏది.?



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని వెంకటాపురం గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదకరంగా ఉంది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపు రోడ్డు ఉన్న కారణంగా సూచిక బోర్డు లేకపోవడంతో నేరుగా రోడ్డు కిందకు దూసుకుపోయే ప్రమాదం ఉంది. అక్కడే పంటలకు సాగునీరు అందించే కాల్వ ఉంది ఆ కాలువ కూడా ఎక్కువ నీరు వస్తే రోడ్డుపైకి వస్తాయి. దీంతో మరింత రోడ్డు కోతకు గురయ్యే అవకాశం ఉంది. అమావాస్య ఇతర ప్రత్యేక రోజుల్లో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు ఆ ప్రాంతానికి చెందిన వారికి రోడ్డు మలుపు ఉందని అవగాహన ఉన్నప్పటికీ కొత్తగా వచ్చే భక్తులకు అంతగా అవగాహన లేకపోవచ్చు దీని ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మలుపు దగ్గర సూచిక బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదం జరగకుండా చూడాలని భక్తులు కోరారు.

## సదగోడులో యాదవుల పెద్దమ్మ బోనాలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని సదగోడు గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు కుటుంబ సభ్యులు ఉపవాస దీక్షతో రంగు రంగుల పూలు, బోట్లతో బోనాలు చేసి పురవీధుల గుండా శివ సత్తుల నడుమ ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు చేరుకొని పూజలు చేసి అనంతరం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని భక్తులు తీసుకొచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, కుల పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవాబుపేటలో ట్రాఫిక్ జామ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో,ఆదివారం మండల కేంద్రంలో సంత(అంగడి)కారణంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బాలాజీ వ్యవసాయం మార్కెట్ యార్డ్(గంజి)వరకు కొద్ది సమయం వాహనాలతో కిక్కిరిసిపోయింది.ట్రాఫిక్ జామ్ సమాచారం అందుకున్న మండల ఎస్ఐ విక్రమ్ తక్షణమే స్పందించి నిమిషాలలో ట్రాఫిక్ జామ్ తొలగించారు.ఎస్ఐ విక్రమ్ పనితీరు పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషితో,జడ్చర్ల నియోజకవర్గానికి ఐఐఐటీ,ఇంటిగ్రేటెడ్ స్కూల్,నవోదయ స్కూల్‌ని తీసుకొచ్చినందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఉదయం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మైసమ్మ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జహీర్ అక్తర్,నవాజ్ రెడ్డి,వాసు యాదవ్, కోట్ల రాజేష్ మండల యువజన అధ్యక్షుడు నీలకంఠం, బంక వెంకటయ్య, రమేష్ గౌడ్, శ్రీహరి, సత్యం, నర్సింలు, రాము, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

### బైకును ఢీకొన్న గుర్తుతెలియని కారు వ్యక్తికి తీవ్ర గాయాలు

ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా రాజోళి గ్రామంలో కుర్వ రంగస్వామి అనే వ్యక్తి పొలం పని ముగించుకుని తిరిగి ఇంటికి బైక్ మీద వస్తుండగా,పంప్ హౌస్ దగ్గర గుర్తుతెలియని కారు ఢీ కొట్టి వెళ్లిపోగా.కుర్వ రంగస్వామి కి కాలు విరిగి తీవ్ర గాయాలు అవ్వడంతో స్థానికులు గమనించి రాజోళి ఎస్సైకి సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని,రంగ స్వామి ను కర్నూల్ హాస్పిటల్ కి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



# కార్మిక బీమా.. భవితకు ధీమా

**- బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు**



**కృష్ణ మేజర్ న్యూస్ :** భవన ,ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాల్లో భరోసా నింపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా (లేబర్ ఇన్సూరెన్స్) బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు ఉదయానే పనికి వెళ్లి సాయంత్రమైనా ఇంటికి రాకపోతే ఆ కుటుంబానికి ఎంతో ఆందోళన ఎప్పుడు ఏమి జరుగుతుందోనన భయం వెంటాడుతుందని వాపోయారు. కార్మికుల కష్టాలు దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఇతర కూలీలతో పాటు కార్మికులందరూ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఏడాదికి రూ. 22 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, అలాగే ఐదు సంవత్సరాలకు గాను ఒకేసారి కేవలం రూ.110 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ముఖ్యంగా లేబర్ ఇన్సూరెన్స్ కు దరఖాస్తు చేసుకోవడానికి 18 నుండి 55 సంవత్సరాలు స్త్రీ, పురుషులకు వర్తిస్తుందన్నారు. కాబట్టి రేషన్ కార్డు ,ఆధార్ కార్డు ల జిరాక్స్ జత చేసి మీ సమీపంలోని బ్యాంకులో చలానా రసీదు లను జత చేసి లేబర్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ కు దరఖాస్తు చేసిన పాలసీదారు సహజ మరణం పొందితే రూ 1 లక్ష 30 వేలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 6 లక్షలు అదేవిధంగా ఒక కుటుంబం ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కొక్కరికి వివాహన నజరానాగా రూ.30 వేలు లేబర్ ఇన్సూరెన్స్ సంస్థ అందజేస్తుంది పేర్కొన్నారు. అనంతరం ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ. 30వేలు చొప్పున లబ్ధిదారులకు చెల్లిస్తుందని అన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తర్వాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే రూ. 2 లక్షల 50వేలు అదే 100 శాతం వికలాంగుడిగా ఉంటే రూ.5 లక్షల పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ను ఒక్కసారి రూ 110 చెల్లిస్తే ఐదు సంవత్సరాల వరకు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కాబట్టి ఈ లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ అధ్యక్షులు కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని దేశ అభివృద్ధి మోదీతోనే సాధ్యమని మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.

# ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుందాం గణేష్ ఉత్సవ సమితి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుందామని గణేష్ ఉత్సవ సమితి నాయకులు అన్నారు. ఆదివారం పట్టణం లో జరిగిన ఉత్సవ సమితి సమావేశంలో పలు నిర్ణయా లు తీసుకున్నారు. హిందూ ఉత్సవాలపై అనవసర ఆంక్ష లు



విధించరాదని పేర్కొన్నా రు.అలాగే సంస్కృతి సాంప్ర దాయలను పరిరక్షించేలా అందరికీ ఆదర్శంగా ఉత్సవా లు జరుపుకోవాలని కోరారు.ఉత్సవాలకు అధికారులు సహకారం అందించాలని కోరారు.నారాయణపేట మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఆపేరును అలాగే కొనసాగించేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ,వి ఎచ్ పి నాయకులు చెన్నారెడ్డి, ప్రవీణ్, శివకుమార్, నందు నామాజీ, పోషల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రేజంగ్లా రజ్ కలశ యాత్ర తెలంగాణలో ఘనంగా ప్రారంభం

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న రేజంగ్లా రజ్ కలశ యాత్ర శనివారం కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించింది ఈ యాత్ర భారత యాదవ జవాన్ల వీరత్వాన్ని, దేశభక్తిని, మరియు ఆహిర్ రెజిమెంట్ అవసరతను ప్రజల్లోకి తీసుకెళ్లే మహా ఉద్యమంగా కొనసాగుతోంది కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు, రేజంగ్లా కలశ యాత్ర రాష్ట్ర కన్వీనర్ మరియు ఎమ్మెల్సీ డీ.టి. శ్రీనివాస్ యాదవ్ , జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, యువజన అధ్యక్షులు మరియు కన్వీనర్ గౌర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, రాష్ట్ర మాజీ సైనికుల విభాగం కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ గారికి పవిత్ర కలశాన్ని రేజంగ్లా రజ్ కలశ యాత్ర జాతీయ కో కన్వీనర్ సి కిరణ్ యాదవ్ సమక్షంలో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని నారాయణపేట జిల్లా ఎక్లాస్ పూర్ గ్రామంలో దాదాపు 100 మందితో పాదయాత్ర నిర్వహించి, గ్రామంలోని గీత భవన్ వద్ద కలశానికి పూజలు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రేజంగ్లా యాత్ర ఇంచార్జి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకట నరసయ్య యాదవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు జిల్లా అధ్యక్షులు బల్లప్ప యాదవ్, రఘువీర్ యాదవ్ మరియు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకత్వం సమన్వయంతో నిర్వహించారు. గ్రామస్థులకు రేజంగ్లా యుద్ధ విశేషాలు, యాదవ్ జవాన్ల సాహసం, మరియు ఆహిర్



రెజిమెంట్ అవసరత గురించి అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రంలో యాదవుల ఐక్యతను, గౌరవాన్ని, మరియు దేశభక్తిని ప్రతిబింబించేలా కొనసాగుతోంది.

సూర్య
www.suryaa.com
సోమవారం
11 ఆగష్టు 2025

## గ్రామాల చరిత్రని దేశ చరిత్రల కు మూలం

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామాల చరిత్రని దేశ చరిత్రలకు మూలంగా ఉన్నదని ఇలాంటి చరిత్రలను ప్రతి గ్రామంలోనూ పుస్తకాన్ని రచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ రమేష్ బాబు రచించిన బుద్ధారం చరిత్ర సంస్కృతి గ్రంథాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధారం శతాబ్దాల చరిత్ర గ్రంథస్తం కావడం రేపటి తరాలకు ఎంతో అవసరమని అన్నారు గోనబుద్ధారెడ్డి తో మొదలుకొని కాకతీయుల కాలం నుండి వర్ధమానపురం మీదుగా గొప్ప చరిత్రను కలిగి ఉన్నదని పూర్వకాలం దుర్గారావు ఒక గొప్ప నగరం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోక్నాథ్ రెడ్డి ఆర్ బలరాం రెడ్డి అచ్యుత రామారావు పలుస శేఖర్ పుల్యానాయక్ ఉమామహేశ్వర్ ఓంకార్ శివకుమార్ వెంకటయ్య పరంధాములు తదితరులున్నారు.

## నేటీ బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

### - ప్రగతి శీల యువజన సంఘం




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో గంజాయి మత్తు డ్రగ్స్ మద్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సోమవారం బైక్ ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ సిద్దు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు హైదరాబాద్ వరకే ఉండే ఒకప్పుడు పరిస్థితి కానీ నేడు గ్రామాల్లోకి స్కూల్లో కాలేజీలోకి వచ్చిన పరిస్థితి ఉందని దీనికి వ్యతిరేకంగా యువత పోరాడాలని దీన్ని సమూలంగా నాశనం చేయాలని దీనికి వ్యతిరేకంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతుందని వారు అన్నారు.

## పిడుగు పడి గాయాలైన వారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు షేక్షావలి ఆచారి




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ తెలుగు పేట చెందిన యువకులు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దదొడ్డి గ్రామంలోని పొలం పని మీద వెళ్లి ప్రమాదవస్తు పిడుగు పడి గాయాలు అవ్వడం జరిగింది. విషయం తెలియగానే జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు వీరి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లారెడ్డి, అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, తెలుగు వీరన్న,తెలుగు తాయప్ప తెలుగు చిన్న కృష్ణ,తెలుగు పెద్ద కృష్ణ పవనపల్లి రామన్న, తుపత్రాల పాండురంగ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## విఠలాపురంలో ప్రాథమిక పాఠశాల ముందు చెరువులను తలపిస్తున్న వర్షం నీరు



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ చిద్రమయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకునీ, చెరువులను తలపిస్తున్నాయి. మల్దకల్ మండల పరిధిలోని విఠలాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ముందు చెరువుల తలపిస్తున్న వర్షపు నీరు! పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు దాటడానికి నాన్న అవస్థలు పడుతున్నారు. చిన్నపిల్లలతో సహా పెద్ద వారికి కూడా ఈ వర్షపు నీటిలో కింద మీద పడుతూ లేస్తూ వారి యొక్క చదువునీ కొనసాగించుకోవడానికి పాఠశాలకు వెళ్లడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. విఠలాపురం గ్రామం నుంచి చిప్పదొడ్డి గ్రామ వరకు గత కొన్నేళ్ల నుంచి రోడ్డు గుంతలతోనే దర్శనమిస్తుంది. విఠలాపురం గ్రామం చిన్నపాటి వర్షానికి నిరంత చేరి, ఈ రోడ్లలో ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండడంవల్ల పాములు తేలు వంటి విషపూరిత హానికర జీవులు తిరుగుతూ ఉన్నాయి. దీంతో ఈ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు.

## అంతరాష్ట్ర రహదారికి మరమత్తులు చేయించిన ఐజ ఎస్సై





**ఐజ మేజర్ న్యూస్ :** ఎస్సై శ్రీనివాసరావు చొరవ..అయిజ పట్టణానికి సమీపంలోని అయిజ – నాగలదిన్నె అంతర్రాష్ట్ర రహదారి పై రాకపోకలు ప్రారంభ మయ్యాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి పోలోని వాగు వరదనీటితో పొంగి ప్రవహించింది. దీంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డుతో పాటు పైప్ కల్వర్టు పై వేసిన మట్టి కొట్టుకుపోవడంతో శనివారం నుంచి అంతర్రాష్ట్ర రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్పందించిన ఎస్సై శ్రీనివాసరావు ఆదివారం స్వయంగా పరిశీలించి కొట్టుకుపోయిన అప్రోచ్ రోడ్డుపై మట్టి తరలించడంతోపాటు కల్వర్టు కు మరమ్మతులు చేయించారు. దీంతో అంతర్రాష్ట్ర రహదారిపై రాకపోకలు షురూ అయ్యాయి. రాకపోకలు సాగించేందుకు రోడ్డు మరమ్మతులు చేపట్టిన ఎస్సైని రహదారిపై వెళ్లే గ్రామాల ప్రజలు, వాహనదారులు అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయని బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి. -సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్:** బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేయని బిజెపి ఎంపీలు రాజీనామా వెంటనే రాజీనామా చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి అమలు చేయాలని కోరుతూ ఆదివారం అడ్డాకల్ మండల కేంద్రంలో సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ బిజెపి పేదల రిజర్వేషన్లకు పూర్తి వ్యతిరేకంగా ఉందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించకుండా అడ్డుపడటం దుర్మార్గం అన్నారు. బీసీ రిజర్వేషన్లు ఆమోదిస్తే ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ వెళ్తాయని అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని బిజెపి ఎంపీలు కల్లబొళ్ళు మాటలు చెబుతూ రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండల్ కమిషన్ వ్యతిరేకంగా రథయాత్రలు తీసుకువచ్చి బీసీ ఉద్యమాన్ని పక్కకు నెట్టిన ఘనత బిజెపి అని తెలిపారు. కార్యక్రమంలో కెపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య,కెవిపిఎస్ మండల అధ్యక్షులు అధ్యక్షుడు బాలరాజ్, నాయకులు ప్రసాద్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రశాంత్, నాయకులు ఆంజనేయులు, నరసింహ, మోష, రాజేష్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, శంకర్ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### - సిఐటియు జిల్లా నాయకులు కిల్లె గోపాల్



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు తక్షణమే పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని సిఐటి జిల్లా నాయకులు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఆదివారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భూత్పూర్ లో నిరసన తెలిపారు. బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రజలంతా ఖండించాలని, ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్ వ్యతిరేకత ఆపాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేసి బీసీలకు సామాజిక న్యాయం చేయాలని, రాజకీయం చేయకుండా బీసీలకు పార్లమెంట్లో వెంటనే బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం క్యూబా సంఘీభావ నిధి కోసం మండల కేంద్రంలోని షాప్ ల నుండి విరాళాలు సేకరించి సిఐటియు రాష్ట్ర కమిటీకి పంపించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు అల్లీపురం మైబు,జి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు బండి చంద్రమ్మ,జిల్లా కమిటీ సభ్యులు బీజిని కృష్ణయ్య పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీలో ఆమోదించిన42 శాతం బీసీ రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో ఆమోదింప చేయాలని, బీసీల పట్ల తన వైఖరి వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ ను ఆమోదించాలని కోరుతూ ఆదివారం జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేయని రాష్ట్రంలోని 8 మంది బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలన్నారు. బిజెపి పేదల రిజర్వేషన్లు పూర్తిగా వ్యతిరేకంగా ఉందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించకుండా అడ్డుపడుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ అమలుకు బిజెపి ఎంపీలు ముందుండి ఆమోదింప చేయాలని, లేని యెడల ఎంపీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, నగర కార్యదర్శి చంద్రకాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, దిప్లా నాయక్,రాజ్ కుమార్, జిల్లా నాయకులు భరత్, మన్నపురం రాములు, నగర పార్టీ నాయకులు ఖయ్యూం, నాయకులు భగవంతు, శ్రీనాథ్, వెంకట్ రాములు, బాలయ్య పాల్గొన్నారు.

# సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా సత్యనారాయణ కాలనీలో రాఖీ వేడుకలు

**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ కమిటీ హాల్‌లో రక్షాబంధన్ శుభాకాంక్షలతో, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వక్త యం. సూర్యనారాయణ మూర్తి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి హాజరయ్యారు. అక్కల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సురేందర్ రెడ్డి, కృష్ణ చారి, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొని సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ సోదర-సోదరీమణుల అనుబంధాన్ని మరింత బలపరచే పవిత్రమైన సందర్భమని, ఈ



రక్షా భంధన్ కార్యక్రమంలో పాల్గొన్న అరెస్సెస్ ప్రతినిధులు..

సంప్రదాయాన్ని తరతరాలకు అందించాలన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమ, ఐక్యత పెంపొందించడంలో ఇటువంటి వేడుకలు కీలకమని పేర్కొన్నారు.

# శ్రీ సత్యసాయి గ్రామోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహిద్దాం

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 10)ః**
గ్రామ సేవయే రామసేవ అని చాటి చెప్పిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించబోయే శ్రీ సత్యసాయి గ్రామోత్సవం కార్యక్రమాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ, రాష్ట్ర మెడికల్ సమన్వయ కర్త భాస్కర్ రావు అన్నారు. ఆదివారం రోజు కేరెల్లిలోని శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క 25వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా 306 గ్రామాలలో ఆగస్టు 23 మరియు 24 తేదీలలో శ్రీ సత్యసాయి గ్రామ ఆనందోత్సవ సంబరాలను ఎన్నుకున్న గ్రామాలలో విజయవంతం చేయాలని సేవాదళ్ సభ్యులకు సూచించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు శ్రీ జగదీశ్వర్ సింగ్




ఠాకూర్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం యొక్క సేవలు చుట్టుపక్కల అనేక గ్రామాలకు విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం జరిగిన కార్యక్రమాల వివరాలను ప్రధాన కార్యదర్శి ఎం. ప్రేమ్ కుమార్ వివరించారు. వచ్చే సంవత్సరానికి అనగా (2025-2026)కి సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# "ఆగస్టు 12లోపు రైతు భీమా నమోదు తప్పనిసరి" మాధవి లత

**రూ.5 లక్షల భద్రతా పథకం.. కీసర మండల రైతులకు తుది గడువు**

**కీసర,మేజర్ న్యూస్( ఆగస్టు 10):**
కీసర మండలంలోని రైతులు జాగ్రత్త! కొత్త పట్టా, పాస్‌బుక్ పొందినా ఇంకా రైతు భీమా చేయించుకోని వారు ఈ నెల 12వ తేదీ లోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వి. మాధవి లత స్పష్టం చేశారు. 11వ తేదీకి ముందుగానే నామినేషన్ ఫార్మ్ నింపి, రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు తీసుకుని మండల రైతు వేదికలోని వ్యవసాయ అధికారి కార్యాలయానికి స్వయంగా హాజరై సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల రైతులకే ఈ పథకం వర్తిస్తుంది. రైతు మరణించినపుడు కుటుంబానికి 5 లక్షల పరిహారం



అందించే రైతు భీమా పథకం ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మాధవి లత వివరించారు. ఇప్పటికే భీమా ఉన్నవారు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే రైతు వేదిక వద్దే చేయించుకోవచ్చని సూచించారు."గడువు మించితే ప్రయోజనం దక్కదు.. కాబట్టి అర్హులైన ప్రతి రైతు తక్షణం నమోదు చేసుకోవాలి" అని మాధవి లత పిలుపునిచ్చారు.

# రాష్ట్ర నాయకత్వం వైపు అడుగులు



**- నర్సింగరావుకు శుభాకాంక్షల వెల్లువ**

**షామీర్పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 10):**
షామీర్పేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నర్సింగరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఉమ్మడి షామీర్పేట మండలంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, కీసర మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిందం మహేందర్, జహార్ నగర్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పలుగుల రాజేశ్వర్ పటేల్, షామీర్పేట మండల సంఘ సభ్యులు పాల్గొని నర్సింగరావుకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు ఆకాంక్షించారు.

## మహాలక్ష్మినగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మినగర్ కాలనీలో గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుందన్న సమాచారంతో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం కాలనీని సందర్శించి సమస్యను తెలుసుకొని వెంటనే హైడ్రా అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించచేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సూపర్‌వైజర్ సతీష్, కాలనీ అధ్యక్షులు యాదయ్య, రాజు, హరి, బిజెపి నాయకులు విష్ణువర్దన్, శంకరయ్య, ప్రధాన కార్యదర్శి విష్ణు వర్దన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 11న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించపోవడం వల్ల ఈనెల 11 వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నాను జయప్రదం చేయాలని టిఎపిఆర్‌పిఎ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం జనప్రియ హోమ్స్ కాలనీ చింతల్‌కుంట లోజరిగిన సమావేశంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలలో నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించడం తప్ప మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదన్నారు. సమసయలు పరిష్కరించకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అసంతృప్తితో ఉండి కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం గట్టిన సంగతి రేవంత్‌రెడ్డి మర్చిపోద్దని ఈ విషయాలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెల్లడానికి ఈనెల 11 వ తేదీ 11 గంటల నుండి కలిసి వచ్చే పెన్షనర్ల సంఘాలతో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఈ సందర్భంగా బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యన్ సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.క్రిష్ణారావు, బిజెఎమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. భగవంతరెడ్డి, కోశాధికారి యస్ భాస్కర్‌రాజు, కార్యదర్శి కేశవరావు, కె. బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ళ అనుబంధం మరుపురానిది : వినయ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధం మరుపురానిదని వికలాంగుల హక్కుల పోరాట పరిరక్షణ సమి తి మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నా రు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా వినయ్ చెల్లెళ్ళు విజ యలక్ష్మి, సంధ్యారాణి, ఉటిలా శ్రావణి, ఫరీన్, రజిత తదితరులు మల్కాజిగిరికి వచ్చి ఆయనకు స్వీట్స్ తిని పించి, రాఖీలు కట్టా రు. మా అన్నయ్య ఎల్ల వేళలా ఆయురారో గ్యాలతో సుఖసంతో షాలతో నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. కానుకలు ఏమి ఆశించకుండా రక్త సంబంధానికి విలువ ఇచ్చి జరుపుకునే అనురాగాల ఆత్మీయపండుగ రాఖి అన్నారు. ఈ సందర్భంగా వినయ్, తన చెల్లెళ్ళకు కానుకలు అందజేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అచ్చంపేట గడ్డ పై కాషాయ జెండా ఎగరేస్తా

- గువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట గడ్డమీద కాషాయం జెండా ఎగరేస్తానని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు టిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ నేను, నాకోసం కాదు అచ్చంపేట కోసం 'కాషాయ జెండాను'అచ్చంపేట గడ్డపైన ఎగరేస్తా గువ్వల బాలరాజు అన్నారు.కెసిఆర్ కుటుంబ వ్యక్తిగత స్వార్థం కోసం బీఎస్ఆర్ఎస్ పార్టీ నన్ను వాడుకుందని బి ఆర్ ఎస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీలో తన జర్నీని సామాన్య కార్యకర్త మాదిరిగా ప్రారంభిస్తానని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశ రక్షణ, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న బీజేపీలో సామాన్య కార్యకర్తగా ఉంటానని చెప్పారు. గత రెండు దశాబ్దాలు నిబద్ధన కలిగిన కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో పని చేశానని, అదే స్ఫూర్తిని బీజేపీలోనూ కొనసాగిస్తానని చెప్పారు. తాను పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలకు చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు అచ్చంపేట ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.తాను ఇలా చేయటానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ముందే తెలిస్తే. బీఆర్ఎస్ ప్లాన్ బీ అమలు చేసి తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్న కారణంతోనే ఎవరికీ చెప్పకుండా రిజైన్ చేసినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని,ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తాను కొనసాగిస్తాని, తెలంగాణ లో బీజేపీ విజయం అచ్చంపేట నియోజకవర్గం నుంచి మొదలవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ , ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు , మాజీ బీసీ కమిషన్ ఆచారి . జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, దిలీప్ చారి సోలంకి శంకర్ , ముక్తాల రేణయ్యా, బల్మూరు జానకి గంగిశెట్టి నాగరాజు, రంగినేని రవీందర్, వరికుప్పల ఆంజనేయులు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి,అచ్చంపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు అధ్యక్షురాలు కాత్రావత్ జ్యోతి , సోషల్ మీడియా టీం అచ్చంపేట మహిళా నాయకురాలు తేజశ్విని, అమర్ శివచంద్ర, చందూలాల్, శ్రీను నాయక్ మంగ్య నాయక్ బాలాజీ శ్రీనివాస్ గౌడ్,రవి రాజు.తదితర సీనియర్ బిజెపి నాయకుల సమక్షంలో గువ్వల బాలరాజు, బిజెపి కండువా కప్పుకొని, బిజెపి సభ్యత్వం తీసుకొని కమలదళంలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఊట్కూర్ రైతుల వినతిపత్రం డీకే అరుణకు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం కారణంగా భూములు కోల్పోతున్న ఊట్కూర్ మండల దంతనపల్లి గ్రామ రైతులు, ఆదివారం నాడు మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు ఎంపీ డీకే అరుణకు, వినతిపత్రం సమర్పించారు.రైతులు తమ వినతిపత్రంలో పేర్కొన్న విషయాలు ప్రస్తావిస్తూ, ప్రస్తుతం గ్రామ పరిధిలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ ఎకరాకు రూ. 50 లక్షల నుండి రూ. 1 కోటి వరకు ఉన్నా, అధికారులు పాత రిజిస్ట్రేషన్ విలువల ఆధారంగా మాత్రమే నష్టపరిహారం చెల్లించబోతున్నారని, ఇది అన్యాయమని అన్నారు. కనీసం ఎకరాకు రూ. 60 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదనంగా వారు చేసిన డిమాండ్లు: ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి డిపిఆర్ లు విడుదల చేయాలి.ప్రభావిత భూముల పూర్తి వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. నష్టపరిహారం ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ప్రభావిత చెరువుల పూర్తి తవ్వకం చేయాలి. రైతులకు ఒండ్రు మట్టి తవ్వకానికి అనుమతులు ఇవ్వాలి. ముంపు గ్రామంగా గుర్తించి, సక్రమ పునరావాసం కల్పించాలి. గ్రామ పరిధిలో పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించాలి. అని తమ డిమాండ్ల వినతిపత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో భాజపా మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్, ఎం. సురేందర్ రెడ్డి, ఎం. తరుణ్, రామ్ రెడ్డి, వడ్ల మొనప్ప, ఎం. అనిల్ కుమార్, కాత్రేపల్లి, కాచువార్ రైతులు పాల్గొన్నారు.

## చౌడాయపల్లిలో త్రైత సిద్ధాంత హిందూ ధర్మ ప్రచారము



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని చౌడాయపల్లిలో ఆదివారము త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక మద్దిగట్ల కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల హిందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ పూర్వం శ్రీకృష్ణాష్టమి వేడుకలు 11 రోజులపాటు చేసే వారని చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారని అన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో పకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ఉండవని, దేవుడే భగవంతుడిగా అవతరించిన శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలో ఊరేగింపు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి సభ్యులు రాఘవేంద్ర చారి, రవి, మనోహర్, రమేష్, సుదర్శన్, శివలీల, బాలరాజు, తిరుపతి, మంజుల, సబితా, గౌరి, ఇంద్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన పద్మశాలి సంఘం నేతలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** 45 వ నూలు పూర్ణిమ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్లో 2024-25 వ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పద్మశాలి విద్యార్థులకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నేతలు ఘనంగా సన్మానించారు.ఇంటర్మీడియట్ లో 986 మార్కులు సాధించిన వనం కౌశిక్, 963 మార్కులు సాధించిన గంజి శ్రీ హర్షిత ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అలాగే పదవ తరగతిలో ఎల్లికంటి కీర్తన 569 మార్కులతో, ఏలే. జశ్వంత్ 563 మార్కులతో ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. నీట్ లో 97 పర్సెంటిల్ తో ఎంబిబిఎస్ సీటు సాధించిన మాకం అరుణ్ తేజ ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మెమెంటోతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. 45 వ నూలు పూర్ణిమ ఊరేగింపు విజయవంతం కావడంలో కృషి చేసిన కోలాటం మాస్టర్ కర్నాటి నవీన్, దాసపత్రి శకుంతలని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, బోడ రవీందర్, మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, గుర్రం మల్లికార్జున్, ఎల్లికంటి కృష్ణయ్య, పులిజాల రమేష్, వనం పర్వతాలు, దాసుపత్రి శకుంతల పాల్గొన్నారు.

## మెగా సర్జికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ఆదివారం మూడో విడత మెగా సర్జికల్ క్యాంపును టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ మెగా సర్జికల్ క్యాంపుకు డిఎంహెచ్ఓ రవి నాయక్, సూపర్డెంట్ డా.ప్రభు, డాక్టర్ తార సింగ్, డా.పగడాల శ్రీనివాస్, ఆర్ఎంఓ ప్రదీప్ రాజ్, డా. మహేష్ లు హాజరయ్యారు. అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో మూడో విడత సర్జికల్ మెగా క్యాంప్ ఒక పెద్ద ఎత్తున పేషెంట్లు రోగులు హాజరు తరలివచ్చారు. ఈ





కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు, స్టాఫ్ నర్స్, పారామెడికల్ సిబ్బంది, థియేటర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామానికి చెందిన గోళ్ళ బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 3వేల రూపాయల నగదును ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ కార్యకర్తలు పోతనపల్లి కృష్ణయ్య, బండి లక్ష్మయ్య నాగేంద్రం, మాధవరెడ్డి, మెంట వెంకటేష్, పోతరపల్లి పరుశురాములు, తుమ్మల జంగయ్య ,మల్లేష,సుధాకర్ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757